నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

కొత్తగూడెం టౌన్ : రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

లక్ష్మీదేవిపల్లి : రిజిస్టర్లను పరిశీలిస్తున్న పోలీసులు, అధికారులు


చండ్రుగొండ : గానుగపాడు సహకార సంఘం కార్యాలయంలో రైతులకు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు అందజేస్తున్న సిబ్బంది

కొత్తగూడెం టౌన్, మే 29 : డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం, మండల వ్యవసాయ అధికారి నర్మద ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన సుజాతనగర్‌లోని విత్తన, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లు తెలిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతోపాటు కఠినచర్యలు ఉంటాయన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

లక్ష్మీదేవిపల్లి, మే 29 : డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. మండల వ్యవసాయ అధికారి రాకేష్‌తో కలిసి మండలంలోని విత్తన డీలర్ల షాపులను విస్తృతంగా తనిఖీచేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. విత్తన డీలర్లు విధిగా నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు.

రైతులకు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు

చండ్రుగొండ, మే 29 : మండలంలోని రైతులకు బుధవారం గానుగపాడు సహకార సంఘంలో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను అందజేశారు. గానుగపాడు సహకార సంఘంలో కూపన్లు తెచ్చుకున్న వారికి విత్తనాలు అందజేసినట్లు సొసైటీ సీఈవో లంకా నరసింహారావు తెలిపారు. రైతుల కోసం మరో 35 టన్నుల పచ్చిరొట్ట ఎరువులు కావాలని ఇండెంట్ పంపగా కేవలం 13 టన్నుల మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాలు సరఫరా కాకపోవడం పట్ల మండల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, మే 29 : మండలలోని అశ్వారావుపేట, నారాయణపురం సొసైటీ కార్యాలయాలల్లో బుధవారం పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. రైతులకు సబ్సిడీపై జీలుగులు 30కేజీల బస్తా ధర రూ.1,116లు, జనుములు 40కేజీల బస్తా ధర రూ.1,448లకు అందజేశారు. పచ్చిరొట్ట విత్తనాలు భూసారం పెంచటానికి దోహదపడతాయని ఆయా సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, నిర్మల పుల్లారావు రైతులకు సూచించారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మానేపల్లి విజయబాబు, అరుణ, గిరి, సతీశ్, కిరణ్‌లు, ఏఈవోలు షాకిరాభాను, సతీశ్ పాల్గొన్నారు.

నకిలీ విత్తన విక్రయదారులపై చర్యలు తీసుకోండి

చండ్రుగొండ, మే 29 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కే ఉమ్మర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఏఈవో విజయ్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు తోలెం వెంకటేశ్వర్లు, వెంకట్రామ్, తేజావత్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

చండ్రుగొండ, మే 29 : రైతులకు డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో వినయ్, ఎస్సై మాచినేని రవి హెచ్చరించారు. బుధవారం వ్యవసాయ, పోలీస్‌శాఖలు సంయుక్తంగా మండలంలోని పోకలగూడెం, చండ్రుగొండ, రావికంపాడు గ్రామాల్లోని విత్తన విక్రయ దుకణాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో, ఎస్సైలు మాట్లాడుతూ.. ప్రతి విత్తన కొనుగోలు ప్యాకెట్‌పై కచ్చితంగా రశీదు ఇవ్వాలన్నారు.

గడువులోగా పనులు పూర్తిచేయాలి

బాయిలర్ పనులను తనిఖీ చేస్తున్న పీఅండ్‌పీ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి

అశ్వారావుపేట, మే 29 : నిర్ణీత గడువులోగా బాయిలర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయిల్‌ఫెడ్ పీఅండ్‌పీ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్థానిక అధికారులకు సూచించారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో జరుగుతున్న పనులను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పనులు నిర్వాహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి సీజన్ ప్రారంభం కాబోతున్నందున క్రసింగ్‌కు సిద్ధంగా ఉండాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అప్పారావుపేట ఫ్యాక్టరీలో రూ.82 కోట్లతో చేపట్టిన వేస్ట్ వాటర్ రీసైక్లింగ్, పవర్ ప్లాంట్, 90 టన్నుల సామర్థ్యం విస్తరణ పనులు పూర్తి అయ్యాయని, రూ.30 కోట్లతో అశ్వారావుపేట ఫ్యాక్టరీ బాలయిర్ పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. పనులను సకాలంలో పూర్తి చేయాల్సిందిగా కాంట్రాక్టర్లకు నిర్దేశించినట్లు చెప్పారు. ఆయన వెంట ఫ్యాక్టరీ మేనేజర్లు కల్యాణ్, నాగబాబు ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులపై దాడులు

ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బావ్‌సింగ్

ఇల్లెందు రూరల్, మే 29 : ప్రభుత్వ వైఫల్యంతోనే ఆదిలాబాద్‌లో రైతులపై లాఠీచార్జ్ చేశారని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బావ్‌సింగ్ అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన మాట్లాడారు. విత్తనాల కోసం రైతులు బారులు తీరితే రైతన్నలపై లాఠీచార్జ్ చేయడం అమానుషమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన 5నెలలో రాష్ట్రంలోని రైతుల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. రైతుబంధు, పెట్టుబడి సాయం, కనీసం విత్తనాలు కూడా అందించలేదని దుస్థితితో రాష్ట్ర ప్రభుత్వం ఉందంటే ఆలోచించాల్సిన విషయమన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు అనేక సంక్షేమ పథకాలు పొందారని గుర్తు చేశారు. రైతుల కోసం నిరంతరం తపన పడే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇవేమీ పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరించడం విచారకరమన్నారు.

రూ. రెండు లక్షల రుణమాఫీ ఒకేదఫా చేయాలి

మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్

పాల్వంచ, మే 29 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రైతుల రుణమాఫీని ఒకేదపా చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,. బుధవారం పాల్వంచలోని మంచికంటిభవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రైతుభరోసా పేరుతో ఇస్తున్న డబ్బులను ఈ ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఎకరానికి రూ.7500 చొప్పున జమ చేయాలన్నారు. సమావేశంలో అన్నవరపు సత్యనారాయణ, పుల్లయ్య, కున్సోత్ ధర్మా పాల్గొన్నారు.

'అపరిచిత వ్యక్తుల సమాచారం అందించండి'

పాల్వంచ రూరల్, మే 29 : గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పాల్వంచ రూరల్ ఎస్సై ప్రజలను కోరారు. మండలంలోని కిన్నెరసాని, యానంబైలు తదితర ప్రాంతాల్లో పోలీస్‌శాఖ ముద్రించిన మావోయిస్టుల పోస్టర్‌లను ఆవిష్కరించి బుధవారం పలు ప్రాంతాల్లో గోడలకు అంటించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులని, వారి కార్యకలాపాలకు చరమగీతం పాడాల్సిన అవసరముందన్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

కారుణ్య మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్

భద్రాచలం, మే 29: పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో మే 23న అనుమానాస్పదంగా మృతిచెందిన పగిడిపల్లి కారుణ్య మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని, కారుణ్య మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా, మహాజన సోషలిస్ట్ పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లత డిమాండ్ చేశారు. పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేవంలో వారు మాట్లాడారు. మారుతి కళాశాలలో పదేళ్ల కాలంలో విద్యార్థినులు లైంగిక వేధింపులకు గురై ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. క్రిస్టియన్ సంప్రదాయ ప్రకారం కారుణ్య మృతదేహాన్ని మట్టిలో పూడ్చి పెట్టాల్సి ఉండగా కళాశాల యాజమాన్యం ఒత్తిడి మేరకు దహనం చేశారని వాపోయారు. గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి, మారెడ్డి శివాజీ, శేఖర్, శ్రీను, కొంచర్ల కుమారి తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య మృతిపై ఆధారాలుంటే ఇవ్వండి

భద్రాచలం, మే 29: కారుణ్య మృతిపై ఆధారాలుంటే పోలీసులకు ఇవ్వాలని భద్రాచలం పోలీసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారుణ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సీసీ పుటేజ్, సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నామని, విచారణ చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి దుష్ప్రచారాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దని, అలా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీస్ స్టేషన్ సమీపంలో ఏఎస్సైపై దాడి

ఘర్షణ పడుతున్న వారిని వారించేందుకు వెళ్లగా ఘాతుకం

ఇసుక మాఫియా వ్యక్తుల ప్రమేయం..? ఐదుగురిపై కేసు

పోలీసు స్టేషన్ సమీపంలో దుండగులను వారిస్తున్న ఏఎస్సై (తెలుపు రంగు దుస్తుల్లో ఉన్న వ్యక్తి)

సారపాక/ బూర్గంపహాడ్, మే 29: శాంతిభద్రతలకు నిలయమైన పోలీసుస్టేషన్ సమీపంలో సివిల్ దుస్తుల్లో విధుల్లో ఉన్న ఏఎస్సైపై దాడి జరిగిన ఘటన బూర్గంపహాడ్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బూర్గంపహాడ్ ఏఎస్సై సత్యం బుధవారం సివిల్ దుస్తులతోనే స్టేషన్‌లో విధుల్లో ఉన్నారు. అయితే స్టేషన్ సమీపంలో కొందరు వ్యక్తులు ఘర్షణ పడుతున్నారు. దీంతో స్టేషన్ నుంచి బయటకు వచ్చిన ఏఎస్సై సత్యం.. వారిని వారించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు ఏఎస్సైపై దాడి చేశారు. దీంతో తనపై దాడి చేసిన వారిపై ఏఎస్సై వెంటనే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఏఎస్సైపై దాడి చేసిన వారిలో మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ గ్రామాలకు చెందిన నిమ్మల హరీశ్, ప్రసాద్, గుండె వెంకటేశ్, మహేశ్, కన్నెబోయిన సారథి ఉన్నారు. ఈ విషయంపై ఎస్సై సుమన్‌ను 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా.. ఏఎస్సై ఫిర్యాదు మేరకు దాడి చేసిన ఐదుగురు వ్యక్తులపై 353 సెక్షన్ కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం మత్తులో ఇసుక మాఫియా వ్యక్తులు ?

ఇదిలా ఉండగా ఇటీవల పినపాక పట్టీనగర్‌లో కారు – బైకు ఢీకొన్న ప్రమాద ఘటనలోని కారు రిలీజ్ ఆర్డర్ కోసం సంబంధిత వ్యక్తులు స్టేషన్‌లోకి వస్తున్నారు. ఆ వెనుకనే ఆటోలో వచ్చిన ఇసుక మాఫియాకు చెందిన వ్యక్తులు స్టేషన్‌లోకి వెళ్లబోతూ.. 'తప్పుకోండి' అంటూ వారి పట్ల దురుసుగా వ్యవహరించారు. దీంతో వారిరువురి మధ్య వాగ్వాదం జరుగుతుండగా వారిని వారించేందుకు ఏఎస్సై వెళ్లారు. దీంతో అప్పటికే మద్యం మత్తులో ఉన్న ఇసుక మాఫియా వ్యక్తులు ఏఎస్సైపై దాడి చేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

రెండు తులాల బంగారు గొలుసు రికవరీ

కొత్తగూడెం క్రైం, మే 29 : దొంగతనాలకు పాల్పడేందుకు వచ్చిన వ్యక్తిని గుర్తించిన వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను కొత్తగూడెం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ముప్పారపు కరుణాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం బస్టాండ్‌లో ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపిస్తున్న ఓ వక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో సదరు యువకుడు జుంజునూరి శ్రీనుగా గుర్తించారు. దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో యువకుడు అంగీకరించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇటీవల ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని రెండు ఇండ్ల తోపాటు, సింగరేణి క్వార్టర్స్‌లో చోరీలకు పాల్పడినట్లు వివరించారు. యువకుడి వద్ద నుంచి రెండు తులాల బంగారు గొలుసుని రికవరీ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ కరుణాకర్

1న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

టేకులపల్లి, మే 29 : మండల సర్వసభ్య సమావేశం జూన్ 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవీంద్రరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎంపీపీ బానోత్ మౌనిక అధ్యక్షతన ఉదయం 10.30గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నర్సింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

భద్రాచలం, మే 29: మారుతి నర్సింగ్ కళాశాలలో కారుణ్య అనుమానస్పదంగా మృతి చెందిందని, నర్సింగ్ కళాశాల యొక్క గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ సంఘాల జేఏసీ, హ్యూమన్ రైట్స్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఐటీడీఏ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు.

విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి

భద్రాచలం, మే 29: విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి అన్నారు. బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏపీటీఎఫ్ తెలంగాణలో తెలంగాణ ప్రొగ్రాం టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్)గా ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేట్ శక్తుల నుంచి విద్యారంగాన్ని విముక్తి చేసి విద్యారంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచి పాఠశాల వ్యవస్థను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, ప్రకాష్ రావు, నాగభూషణం, లక్ష్మి, మల్లయ్య, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కాచనపల్లి అమరులు ఎర్ర జెండాలో కదులుతున్నారు

టేకులపల్లి, మే 29 : కాచనపల్లిలో అమరులైన వారు ఎర్రజెండాలో కదులుతున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు సీతారామయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అమరుల స్థూపం వద్ద భూక్య హర్జ్య అధ్యక్షతన జరిగిన 33వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నోముల భాను చందర్, భూక్య నర్సింగ్, బోడ మంచా, దరావత్ బీక్య, తోటకూరి సతీశ్, గుగులోత్ నాగేశ్వరరావు, మాలోత్ వసంత రావు, చందర్, వెంకన్న, జాను, మంగీ లాల్ పాల్గొన్నారు.

లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కాలేజ్
2024 ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులతో అవ్వాల్సి ఖలదరు... అర్హత సంపాదించిన...లిటిల్‌ఫ్లవర్స్ కే మార్కులు!...
Intermediate 2nd Year -2024
STATE TOP MARKS 989 Suhana Afza H.T.No.2444203388 MPC
STATE TOP MARKS 988 V.Pravalika H.T.No.2444203303 MPC
STATE TOP MARKS 986 Md.Shama Ara H.T.No.2444202802 BiPC
MPC, BIPC, CEC, HEC, MEC E/M & T/M
అత్యధికులు జరుగుచున్నవి
మెడికల్ కాలనీ, భద్రాచలం
Cell : 9866810122, 9121183410

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం,వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

సారపాక/బూర్గంపహాడ్, మే 29: గోదావరిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్న ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో గోదావరి బ్రిడ్జి కింద ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం అందుకున్న ఎస్సై సుమన్ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడుల్లో ఆరు ట్రాక్టర్లు పట్టుబడగా మరికొన్ని తప్పించుకున్నట్లు సమాచారం. పట్టుబడిన ట్రాక్టర్లను పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

అశ్వాపురం, మే 29: మండల కేంద్రానికి చెందిన కొండ్రు జంపయ్య ఇటీవల తన మొబైల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. సీఐ జి.అశోక్‌రెడ్డిని సంప్రదించగా సెంట్రల్ ఎక్యూప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) యాప్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ కనిపెట్టి బుధవారం బాధితునికి అప్పగించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

మావోయిస్టుల పోస్టర్లను అతికించిన పోలీసులు

దుమ్ముగూడెం, మే 29: మావోయిస్టుల సమాచారం ఇస్తే బహుమతులు అందజేస్తామని భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్ అన్నారు. మండలంలో పలు ప్రదేశాల్లో మావోయిస్టులపై ప్రకటించిన రివార్డుల వివరాలతో కూడిన ప్లెక్సీలను దుమ్ముగూడెం సీఐ అశోక్, ఎస్సైలు గణేష్, కేశవ గ్రామాల్లో అంటించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పోలీసు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఉక్కుపాదం

కరకగూడెం, మే 29: మండలంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు వరుస దాడులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎస్ఐ రాజేందర్ నేతృత్వంలో కన్నాయిగూడెం పంచాయతీ కల్వలనాగారం అటవీ ప్రాంతంతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని డ్రమ్ముల్లో బెల్లం పానకాన్ని పారబోశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడారు. సారా తయారు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బెల్లం అమ్మకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

సారపాక, మే 28: గోదావరి నదిలో ఈత కొట్టేందుకు వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతదేహం బుధవారం ఉదయం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండలం తూరుబాక పంచాయతీ రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఎర్రబోలు కోటిరెడ్డి మంగళవారం ఇరవెండి పంపుహౌస్ సమీపంలోని గోదావరిలో ఈత కొట్టేందుకు దిగాడు. ఈత కొడుతున్న సమయంలో లోతు ఎక్కువగా ఉండడంతో మునిగి గల్లంతయ్యాడు. పోలీసులు, కుటుంబసభ్యులు నాటు పడవ ద్వారా వెతికినప్పటికీ కోటిరెడ్డి ఆచూకీ లభించలేదు. బుధవారం ఉదయం గాలింపు చేపడుతుండగా కోటిరెడ్డి మృతదేహం లభ్యమైంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా రామయ్య కల్యాణం

భద్రాచలం, మే 29: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో బుధవారం సీతారాములకు నిత్య కల్యాణాన్ని వైభవంగా జరిపారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన

చక్కర తయారీలపై విద్యార్థులకు వివరిస్తున్న ఫ్యాక్టరీ ఎంప్లాయి కన్నారావు

అశ్వారావుపేట, మే 29 : వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్ల సందర్శనలో భాగంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థులు బుధవారం కల్లూరు, గంగారంలో పర్యటించారు. ముందుగా కల్లూరూ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. అక్కడ చక్కెర తయారీ, ఉప ఉత్పత్తులు, ముడి సరుకు, ప్రాసెసింగ్ విధానాన్ని ఫ్యాక్టరీ ఎంప్లాయి కన్నారావు విద్యార్థులకు వివరించారు. అనంతరం సత్తుపల్లి మండలం గంగారం కేశవా సీడ్స్‌ను సందర్శించారు. కంపెనీలో జరిగే సీడ్ ప్రాసెసింగ్ పద్ధతి, నాణ్యమైన విత్తన తయారీ, ప్యాకింగ్, యంత్రాల పనితీరును వివరించారు. విద్యార్థుల క్షేత్ర సందర్శనతోనే నైపుణ్యం పెంపొందించుకోవడం సులభంగా ఉంటుందని కళాశాల శాస్త్రవేత్తలు డా.కె.శిరీష, అస్లామ్, కుమారి చరిత తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో ఆశాజ్యోతి ఉన్నారు.

రహదారి ఏర్పాటు చేయాలని వినతి

అశ్వారావుపేట టౌన్, మే 29 : చెన్నాపురం నుంచి గాండ్లగూడెం మీదుగా రహదారి ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు గిరిజనులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు విన్నవించారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సుందరీకరణ చేపట్టే నేపథ్యంలో ఎమ్మెల్యే బస్టాండ్‌ను కలియతిరిగారు. ఈ సందర్భంగా ప్రయాణీకులు ఎమ్మెల్యేను కలిసి తమ గ్రామ సమస్యలను విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు జూపల్లి రమేశ్, తుమ్మా రాంబాబు, నరాల శ్రీను, చిన్నంశెట్టి ఆదినారాయణ ఉన్నారు.

క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

దమ్మపేట, మే 29 : జిల్లా అథ్లెటిక్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలుర గురుకుల మైదానంలో బుధవారం జిల్లా స్థాయి పరుగుపందెంలో ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఎంపికల్లో మొత